క్లుప్తంగా

తిప్పలవలసలో గాంధీజీ విగ్రహావిష్కరణ


తిప్పలవలసలో గాంధీజీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

పూసపాటిరేగ: మండలంలోని తిప్పలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహాన్ని సర్పంచ్ ప్రతినిధి వాసుపల్లి అప్పన్న శుక్రవారం ఆవిష్కరించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రుద్రాబట్ల నరిసింహమూర్తి విగ్రహాన్ని సమకూర్చారు. కార్యక్రమంలో హెచ్ఎం చలం, ఎంపీటీసీ సభ్యురాలు వి.దుర్గమ్మ, వైస్ సర్పంచ్ అమర్‌నాథ్, మూగి శ్రీను పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్


పూసపాటిరేగ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పొగ దట్టంగా కమ్ముదంతో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పరుగు తీశారు. ఎంపీపీ మహంతి కల్యాణి, ఎంపీడీఓ ఎం.రాధిక సూచనల మేరకు సిబ్బంది మంటలను అదుపుచేశారు.

వాటర్ ప్యూరిఫైర్ వితరణ


వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేస్తున్న రమేష్, తదితరులు

పూసపాటిరేగ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పూసపాటిపాలెం ప్రాథమిక పాఠశాలకు పేరాపురం గ్రామానికి చెందిన కె.రమేష్ వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రౌతు స్వామినాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు మాజీ మంత్రి సాంబశివరాజు జయంతి


పెనుమత్స సాంబ శివరాజు(ఫైల్)

నెల్లిమర్ల రూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు 92వ జయంతి కార్యక్రమాలను ఆదివారం ఉదయం 8 గంటలకు మొయిదలోని సాంబశివరాజు స్మృతి వనంలో నిర్వహించనున్నట్టు గ్రామానికి చెందిన పెనుమత్స అభిమానులు తెలిపారు. సాంబశివరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన పేరిట వివిధ సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సుమారు 500 మందికి అల్పాహార విందును ఏర్పాటు చేశామని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విద్యాసామగ్రి వితరణ


చిన్నారులకు పెన్నులు, పుస్తకాలు పంచిపెడుతున్న చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర

విజయనగరం: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని, ధర్మపురిలోని సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి శుక్రవారం వితరణ చేశారు. అంతకుముందు జరిగిన వేడుకల్లో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర త్రివర్ణ పతాకం ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం చిన్నారులతో జాతీయ గీతాలాపన చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆ తర్వాత దేశ స్వాతంత్ర్య సాధనకు పాటుపడిన మహనీయుల త్యాగాలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

- ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి


అవార్డులు అందుకున్న ఉద్యోగులతో ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి

భోగాపురం: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించే ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ సేవలందించే ఉద్యోగులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను శుక్రవారం అందజేశారు. మరింత మెరుగుగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు రావాడ బాబు, పచ్చిపాల నాగలక్ష్మి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సుందరం హరీష్, ఎంపీడీఓ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు


విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి తదితరులు


విజయనగరం అర్బన్: కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జేసీ సేతు మాధవన్


విజయనగరం: జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మహనీయుల గొప్పతనం కొనియాడుతున్న శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి


భోగాపురం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ అనూషరెడ్డి


నెల్లిమర్ల రూరల్: ఒమ్మిలో ఐ లవ్ ఇండియా జెండాతో చిన్నారి


విజయనగరం అర్బన్: కేంద్రియ విద్యాలయంలో ఆకట్టుకున్న విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించడంలో స్వాతంత్ర్య సమరయోధుల కృషిని కొనియాడారు. ఎంతోమంది మహనుబావుల ప్రాణత్యాగ ఫలితమే మనం ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితమని, ప్రతిఒక్కరూ దేశ స్వాతంత్ర్య సాధనకు అశువులు బాసిన మహనీయుల త్యాగాలను మరువకూడదన్నారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా జీవించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

–విజయనగరం, నెల్లిమర్ల నెట్‌వర్క్


విజయనగరం అర్బన్: విజయనగరం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు


విజయనగరం అర్బన్: ఎస్‌బీఐ దగ్గరలోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీ గాంధీ స్మారక నిధి జిల్లా కమిటీ అధ్యక్షుడు పోతన్న తదితరులు


విజయనగరం గంటస్తంభం: లోక్‌సత్తా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు


విజయనగరం టౌన్: ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, తదితరులు


పూసపాటిరేగ: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కల్యాణి, తదితరులు


నెల్లిమర్ల రూరల్: ఒమ్మి ప్రాథమిక పాఠశాలలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ నాయుడు, ఉపాధ్యాయులు


విజయనగరం అర్బన్: జేఎన్‌టీయూ జీవీ యూనివర్సిటీలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఇన్‌చార్జ్ వీసీ రాజ్యలక్ష్మి రిజిస్ట్రార్ జయసుమ తదితరులు


విజయనగరం అర్బన్: కేంద్రియ గిరిజన యూనివర్సిటీలో జెండా వందనం చేస్తున్న వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ తంత్రవా శ్రీనివాసన్


విజయనగరం గంటస్తంభం: జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జిల్లా అటవీ శాఖాధికారి కొండలరావు


విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద జెండా ఎగురవేస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ అప్పలనాయుడు


విజయనగరం ఫోర్ట్: దాసన్నపేట విద్యుత్ భవన్ వద్ద జెండా ఎగురవేస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ లక్ష్మణరావు


విజయనగరం క్రైమ్: జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో ఏఎస్పీ సౌమ్యలత తదితరులు



విజయనగరం అర్బన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సత్య విద్యాసంస్థల డైరెక్టర్ శశిభూషణరావు తదితరులు

రామతీర్థంలో వైభవంగా శ్రావణమాస పూజలు

- గాజుల అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

నెల్లిమర్ల రూరల్: శ్రావణమాసం నాలుగో శుక్రవారం రామతీర్థంలోని మహాలక్ష్మి అమ్మవారిని గాజులతో అర్చకులు సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, వివిధ రకాల ఫల రసాలు, గంధంతో పంచామృతాభిషేకాలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ ఉమా సదాశివాలయంలో కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఈఓ వై శ్రీనివాసరావు, అర్చకులు సాయిరామాచార్యులు, నరిసింహాచార్యులు, మల్లికార్జునశర్మ, కిరణ్, పవన్, రామగోపాలాచార్యులు పాల్గొన్నారు.


గాజుల అలంకరణలో రామతీర్థం శ్రీమహాలక్ష్మి అమ్మవారు

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు ఘన సన్మానం


విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని ఒమ్మి ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను శనివారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం అండలూరి సత్యానందం ఆధ్వర్యంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఐదుగురు జవాన్లు మజ్జి రామప్పుడు, రెడ్డి అప్పలనాయుడు, వల్లూరి రమణ, పొదిలాపు అప్పలనాయుడు, చందక శ్రీనును దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. దేశ రక్షణ కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మజ్జి కంచినాయుడు, గ్రామ పెద్దలు అంబళ్ల అప్పలనాయుడు, దురగాశి ఎర్రంనాయుడు, మజ్జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శోభ

ఆలయాల్లో శ్రావణ శోభ నెలకొంది. శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వేకువ జాము నుంచి ఆలయాలకు చేరుకున్న భక్తులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని సంతోషిమాత మందిరంలో ఆలయ ప్రధానార్చకులు రమేష్ తివారీ నేతృత్వంలో అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. సాయంత్రం అమ్మవారికి గాజులతో ప్రత్యేకాలంకరణ చేయగా, మందిరమంతా వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు దీపారాధనలు చేశారు.

–విజయనగరం టౌన్


ప్రత్యేకాలంకరణలో సంతోషిమాత


పుష్పాలతో తీర్చిదిద్దిన అమ్మవారి చిత్రం, పాదాలు, త్రిశూలం


అమ్మవారికి దీపారాధనలు చేస్తున్న మహిళలు